898) ధన్యాసి

ప॥ గోవింద నంద నందన గోపాలకృష్ణ నీ-।భావము మాకు జిక్కె గోపాలకృష్ణ॥

చ॥ కొంగువట్టి వదేమోయి గోపాలకృష్ణ మా-।పంగెన కోవుదువా గోపాలకృష్ణ।
దొంగతనాల నవ్వేవు గోపాలకృష్ణ।బంగారు కాశతోడి గోపాలకృష్ణ।

**************************************************************************************



**************************************************************************************

చ॥ కొమ్మలచీర లంటిన గోపాలకృష్ణ।పమ్మి నిన్ను తిట్టము గోపాలకృష్ణ।
కుమ్మరించే వేల సిగ్గు గోపాలకృష్ణ।బమ్మెర పోకిందుల గోపాలకృష్ణ॥

చ॥ కొసరకు మంత నీవు గోపాలకృష్ణ (నీ-)।పస నే నెరగనా గోపాలకృష్ణ।
పొసగ శ్రీవేంకటాద్రి బొందితి నన్ను।పసి మెక్కె మొగము గోపాలకృష్ణ॥